## పెద్దలకు మాత్రమే

**సెంటర్ సెన్సేషన్**

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ మొదటి పేజీ చదువుతున్నారు

చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్‌జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

ఆరె. పద్మజా చౌదరి

# నీకూ నాకూ మధ్య

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.

తన కోసం కేటాయించిన గదిలో ఒంటరిగా వున్నాడు శ్రీకాంత్. అసహనంగా బోనులో పడ్డ అడవి మృగంలా వున్నాడు. అతనికి పెద్ద చిరాగ్గా వుంది. కిటికీ చువ్వల్ని పట్టుకొని బయటకు చూస్తున్న వాడల్లా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. చెయ్యి చాపి టేబిల్ మీద అందుబాటులో ఉన్న 'ఆంధ్రభూమి' వీక్లీ తీసుకున్నాడు. అలవాటు ప్రకారం అప్రయత్నంగా పేజీలు తిప్పాడుగానీ దృష్టిని కేంద్రీకరించలేకపోయాడు. కోపంగా పుస్తకాన్ని విసిరి పుచ్చుకొని నేలక్కొట్టాడు.

సరిగ్గా అప్పుడే చంద్రరావు తలుపు నిశ్శబ్దంగా నెట్టుకొని వచ్చాడు. అల్లుడుగారు కోపంగా వున్నారనైతే తెలుస్తోందిగానీ ఎందుకో తెలియలేదు.

బిక్కచిక్కిపోయి గోడకు అంటుకుపోయాడు.

ఆ స్థితిలో వున్న క్రొత్త మామగార్ని చూడగా శ్రీకాంత్‌కు జాలేసింది.

"పాపం ఈయనేం చేశాడు?" అనిపించింది గానీ, అయినా అతని బాధలు అతనివి.

అల్లుడుగారి ముఖంలోని చికాకు కాసింత తగ్గేసరికి మామగారికి ధయిర్యం వచ్చింది. రెండడుగులు ముందుకేసి—

"బాబూ శ్రీకాంత్" అన్నాడు ఎదురుగా వచ్చి నిలబడి. శ్రీకాంత్ పెదవి విప్పకుండా ఏమిటన్నట్టు చూశాడు.

ఆ మాత్రానికే చంద్రరావుకు సంబరం కలిగింది. "తప్పులు జరిగుంటే క్షమించాలి. మీకు ఇంకా ఏం కావాలో చెప్తే అన్నీ అమరుస్తాను. దయచేసి మీ బాధను అమ్మాయిమీద చూపెట్టకండి" చివరి మాట అంటుండగా కంఠం ఒణికింది. అప్రయత్నంగానే అతని చేతులు శ్రీకాంత్ చేతుల్ని పట్టుకున్నాయి.

కళ్ళలో నీళ్ళు నిండుతుండగా—

"చాలా సుకుమారంగా పెంచుకున్నానయ్యా. తల్లిలేని పిల్లని నేనే తల్లిలా కాపాడుకున్నాను" అన్నాడు.

శ్రీకాంత్‌కు సిగ్గేసింది. అయితే లాంఛనాల్లోనూ, మర్యాదల్లోనూ లోటు జరిగి తను అసహనంగా ఉన్నాడని వీళ్ళంతా అనుకుంటున్నారన్నమాట!

ఈ ఆలోచన రాగానే అతనికి ఇంతసేపూ తానెంత ఫూలిష్‌గా ప్రవర్తించిందీ గ్రహింపుకు వచ్చింది. తనలో కలిగిన కలవరపాటును కనపడనీయకుండా హుందాగా—

"డోంట్‌వర్రీ" అన్నాడు.

చెయ్యి చాపి ఆయన భుజం తట్టాలనిపించినా ఆయన స్వయంగా తన మామగారని గుర్తుకు వచ్చి ఆగిపోయాడు.

ఆపాటి అభయానికే పిల్లను కన్న తండ్రి ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. "అమ్మాయి గూర్చి ఇంకేం ఫర్వాలేదు" అని మనసుకు సర్దిచెప్పుకున్నాడు.

ఆ ఆనందాన్ని కొడుకుతో కూడా పంచుకోవాలనిపించింది. వెనక్కు మరలబోతూ ఆగి—

"మీకేమైనా పంపించాలా" అన్నాడు.

"నో... థాంక్స్"

తలుపు నిశ్శబ్దంగా మూసుకున్నాక తేలిగ్గా నిట్టూర్చాడు శ్రీకాంత్. రెండురోజులనుండీ మనసును సర్దుకోలేక సతమతమౌతున్నాడు. కనీసం ఇంతవరకు కన్నెత్తి వధువును చూడలేకపోయాడు.

తమ సాంప్రదాయబద్ధంగా పెళ్ళికూతురి ముఖానికి ముసుగు వేశారు. ఆ మేలి ముసుగులో నుండే ఆమె విశాలనేత్రాలు వరించ వచ్చిన మానవ వీరుని చూచి కాంతులు విరజిమ్మాయని మిత్రులు మేత్రమాడినా అతని మనసులో మల్లెలు గుబాళించలేదు.

వాడిపోయిన పువ్వులా వుంది హృదయం. తలవాల్చుకుని తాళి కట్టించుకున్న వనిత అద్భుత సౌందర్యవతి అని వేడుక చూడవచ్చిన వారంతా వంతపాడినా పట్టించుకోలేదు. అతని చూపు తాకక ఆ అసమాన లావణ్యం

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు

చిన్నబుచ్చుకుంది.

అతని నిట్టూర్పులు చల్లగాలిలో కలిసిపోయి గాలి సైతం వేడెక్కి గబగబా వెళ్ళిపోయింది.

ఆ నిస్పృహ ఎందుకో అతని ఆత్మీయులకు అంతుచిక్కలేదు.

"ఎందుకు నాన్నా అలా వున్నావు? అమ్మాయికేం తక్కువ?" అని ప్రశ్నించిన తల్లికి ముభావమే ఎదురయ్యింది.

భర్త దగ్గరకు చరచరా వెళ్ళింది.

ఆ కళ్ళలో నీళ్ళెందుకో ఆయనకు అర్థం కాలేదు. "ఏమైంది లక్ష్మీ?" అన్నాడు కంగారుగా.

కొడుకు ముఖం చిన్నబుచ్చుకుని వుందని ఆమె అనలేకపోయింది. సరదాగా నవ్వుతూ తిరిగే అతడు నిదానంగా, ముభావంగా వుంటే చూడలేకపోతున్నాను అని అనలేకపోయింది.

"వాడండీ... వాడు...." అంది.

ఆ తర్వాత ఇంకేమీ అనలేక భోరున ఏడ్చింది.


అంపకాలు పెట్టే ఆడపిల్లను కన్నవాళ్ళు చెయ్యాల్సిన కార్యక్రమం, తన భార్య ఎందుకు చేపట్టిందో ఆయనకు ఒక పట్టాన జవాబు దొరకలేదు.

ఆమెను బుజ్జగించి, లాలించి, సమాధానపరచి సమాధానం పొందాడు.

ఆమె బాధ తెలుసుకున్నాక అతడు తేలిగ్గా నవ్వేశాడు.

"పిల్ల కుందనపు బొమ్మలా వుంది. ఒక్కసారి చూశాక కళ్ళు తిప్పుకోగలడా? రేపటినుండీ కోడలు కొంగు వదలకుండా తిరుగుతాడు... వెధవ"

ఆమె కొంచెం కుదుటపడింది కానీ పూర్తిగా శాంతించలేదు. పెళ్ళి మాటలెత్తిన దగ్గర్నుండీ కొడుకు



విముఖంగానే ఉన్నాడు. కచ్చితంగా ప్రశ్నిస్తే కాదనలేక పోయాడు. అయిష్టంగానే అంగీకరించాడు. పెళ్ళికూతురు తల్లీ తండ్రికి నచ్చితే చాలునన్నాడు.

ముహూర్తాలు నిర్ణయించబడిన దగ్గర్నుంచీ ఏదో కోల్పోయినట్టే మసలుతున్నాడు.

"ఈ పెళ్ళి ఇష్టం లేదా?" అంటే పెదవి కదపడు.

నిశ్శబ్దంగా కాలాన్ని గుండెల్లో దాచుకుంటాడు. స్నేహితుల్తో షికార్లు, సినిమాలు, సరదాలు అన్నీ ఆగిపోయాయి. తన గదిదాటి బయటకు రాడు.

ఈవిధమైన ప్రవర్తనకు దాదాపు ఆర్నెల్లనుంచీ అలవాటు పడ్డాడు. మొట్టమొదట్లో అన్నంకూడా సరిగ్గా తినేవాడు కాదు. ఎప్పుడూ పరాగ్గా విరాగ్గా వుండేవాడు. ఒక్కోసారి నిరాశగానూ కనిపించేవాడు.

ఇదంతా చూసి తల్లిదండ్రులు పెళ్ళి ఖాయం చేశారు. అయినా అతనిలో కదలిక లేదు. పేరుకున్న మైనం కరగలేదు.

అప్పుడిక తల్లిలో ఖంగారు, ఆవేదన పుట్టుకొచ్చాయి. పెళ్ళయ్యాక మామూలు అవుతాడ్లే అని సరిపెట్టుకుంది. కానీ, పెళ్ళిలో సైతం అతడు కన్నె పిల్లను కన్నెత్తి చూడక శిలలా కూర్చునే సరికి ఎవరూ చూడకుండా కళ్ళొత్తుకుంది. ఆమె భర్త మాత్రం నిశ్చింతగా, నిబ్బరంగా వున్నాడు. దాన్నే ఆమెకూ అంటించాడు.

కొడుకును మామగారింటికి పంపుతూ

"పిల్ల బంగారుబొమ్మరా! నిదిమి దీపం పెట్టుకోవచ్చును" అంది. అంతకన్నా చెప్పాలని వున్నా మాటలు రాలేదు.

శ్రీకాంత్ బదులేమీ ఇవ్వలేదు. మౌనాన్ని వీడలేదు.

మామగారింటికి వచ్చిన దగ్గర్నుంచీ అతడు ఒక ప్రశ్నగా ఆ ఇంట నిలిచిపోయాడు. ఆడబిడ్డకు యెగతాళి చేయబూనిన వదినలు అతని గాంభీర్యాన్ని, నిరాసక్తతనూ చూసి తలలు దించుకున్నారు. తమలోని దిగులు కొత్తపెళ్ళి కూతురుకు తెలియకుండా దాచుకున్నారు.

అయినా ఎంతకాలం దాగుతుంది? పగటికి అంత్యక్రియలు జరిగి, రాత్రి పుష్పం విచ్చుకుంది.

నీలాల గగనాన నెలవంక పాల నురగలు క్రక్కుతున్నాడు. భూమాత వొడిలో చంద్రకాంతలు విచ్చుకున్నాయి. ప్రకృతి ప్రశాంతంగా వుంది.

సంపెంగల్ని, సన్నజాజుల్ని కలిపి మాల అల్లుతోంది రాగిణి. ఆమె హృదయం వినూత్న భావాలతో రాగరంజితమైంది.

ఆమె పెద్ద వదిన రాగిణి నత్తయిన కేశాలను పూలతో అలంకరించింది. కనబడకుండా పెదాలకు పల్చగా లిప్‌స్టిక్ పూసింది.

"ఎందుకు వదినా?" అందేగాని "పై మెరుగులు అవశ్యం లేదని" పెదవి విప్పి చెప్పలేకపోయింది.

ఆడబిడ్డలో ఆ ధీమా ఎందుకో వారికి అర్థం కాలేదు. అతని ముభావాన్ని, ఆమె ఉత్సాహాన్ని అంచనా వేయలేకపోయారు.

పెళ్ళికూతురు ముస్తాబు అయ్యాక శ్రీకాంత్ గదిని అలంకరించను సిద్ధపడ్డారు. వదినలిద్దరూ నిశ్శబ్దంగా అడుగులో అడుగేసుకుంటూ వెళ్ళేసరికి అతడు ఎప్పటిలానే కిటికీ చువ్వల్ని పట్టుకొని బయటకు చూస్తూ—

ఈసారి వాళ్ళకు అతనిమీద జాలేసింది. "పాపం" అనుకున్నారు.


వీళ్ళనుచూసి ప్రక్కకు తిరిగాడు.

గంపలనిండా వున్న మల్లెలను మాలలతో ఆ గదిని రమణీయ దృశ్యంలా మార్చే ప్రయత్నంలో వాళ్ళు.

అతని చికాకు హెచ్చింది. అయినా

సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ, మూడవ పేజీ చదువుతున్నారు



అదిమిపట్టాడు. "ప్లీజ్" అన్నాడు.

ఆ కంఠంలో అభ్యర్థనా, వ్యధ సమపాళ్ళలో పోటీలు పడ్డాయి.

విప్పవాళ్ళు తెల్లబోయారు. అ(ప్రయత్నంగా పూల చెండుల్ని జారవిడిచారు.

"సారీ, నాకిలాంటివి ఇష్టం లేదు. మీరు మరోలా అనుకోకండి" పూత పూసే (ప్రయత్నంలో అతడు.

వాళ్ళు వచ్చినంత నిశ్శబ్దంగా వెళ్ళిపోయారు.

మంటల్లో నిలున్నట్లు మిగిలాడు అతడు. క్షణాలు దొర్లుతున్నకొద్దీ అతని బాధ అధికమౌతోంది. ఏ క్షణమైనా, తన భార్య అక్కడ దర్శనమివ్వవచ్చునన్న ఊహతో అతడు వెర్రెక్కిపోతున్నాడు.

ఆ ఆలోచన అతన్ని ఎక్కడికో లాక్కువెళ్ళి, గతంలో పారేసుకున్న అనుభవం దగ్గర, అనుభూతిదగ్గర వదుల్తుంది.

దాన్నే అతడింతవరకూ మర్చిపోలేక మదనపడ్తున్నాడు. మర్చిపోలేకనా? నిజంగానే మర్చిపోవాలనుకుంటున్నాడా? కాదు!

అతడు ఆ విషయాన్ని మర్చిపోవాలనుకోవడం లేదు. మననం చేసుకుంటున్నాడు. మళ్ళామళ్ళా కావాలనుకుంటున్నాడు. చిక్కని వ్యధ చెందుతున్నాడు.

సరిగ్గా ఆర్నెల్లనాడు నారాయణఖేడ్ (ప్రయాణం అయ్యాడు కలప కోసం. దార్లో కారు ట్రబుల్ ఇవ్వడంతో ఆగిపోయాడు. అప్పుడే ఫెళ్ళున ఆకాశం విరిగి మీద పడ్తున్నట్టు ఉరుములతో పాటు వాన (ప్రారంభం అయింది.

నిర్మానుష్యంగా వున్న (ప్రాంతం. దారి(ప్రక్కనే అడవి. కారుని చెట్టు (క్రిందకు తీసుకెళ్ళి నిశ్చింతగా లోపల కూర్చున్నాక చూశాడు.

రోడ్డు కడ్డంగా పడి వస్తోందో అమ్మాయి. వేషం చూసి ముందు అనుమానం కలిగినా దగ్గరగా రావడంతో ఆమె అమ్మాయేనని తేలిపోయింది.

కారువిండో వద్దకు వచ్చి "ప్లీజ్" అంది (ప్రాధేయపూర్వకంగా.

అతడు ఆనందంగా తలుపుతీసి ఆహ్వానించాడు. ఆమె లోపలకు అనుమానంగా చూసింది. ఆమె కళ్ళలో భయం లీలగా కదలాడింది. నవ్వొచ్చినా ఆపుకుని "ఫర్వాలేదు రండి" అన్నాడు.

మరో మార్గం లేదు.

ఆమె అతడు తీసిన తలుపులోనుండి కారెక్కి కూర్చుంది. ఇద్దరూ వ్యతిరేక దిశలో దృష్టి సారించి కూర్చున్నారు. మాటలు లేని మౌన వేళ ఊహలు ఉరుకులు తీశాయి. ఒకరి ఆలోచనలు, మరొకరు పదిలేస్తున్నట్టు భావన.

హఠాత్తుగా

ఉరుములు.... మెరుపులు...

కళ్ళముందు చీకట్లు....

ఆమె ఓ క్షణం భయంతో పులిక్కిపడింది. పాములా... అతని చేతులు ఆమె నడుంమీద బిగుసుకున్నాయి.

"ప్లీజ్" అంది తీతహారిణాక్షిణిలా.

డోర్ తెరుచుకునే (ప్రయత్నాన్ని అతడు సాగనీయలేదు. ఆమె కంట చిందిన మంచి ముత్యాలకూ కరిగిపోలేదు. అతని దృష్టి అంతా ఎర్రగా పండిన పెదాల ఒంపులమీద, శంఖంలా తెల్లగా మెరుస్తున్న మెడమీద, ఆ తర్వాత....

"ప్లీజ్" అన్నాడు తిరిగి.

అతని కంఠంలో తొణికిన మత్తు ఆమెను భయపెట్టింది. ఆమెను అతడు మాటాడనీయలేదు. నిస్సత్తువుగా, విరాసక్తంగా ఆ కుసుమం నలిగిపోయింది.

అతని మత్తు వదిలి, తెప్పరిల్లుకుని చూసేసరికి ఆమె లేదు అక్కడ. వర్షమూ తగ్గిపోయింది. రోడ్డుమీద మ్యాటరు సర్రున దూసుకుపోయిన ధ్వనికి అటు దృష్టి మళ్ళించాడు.

ఆమె వెళ్ళిపోతోంది.

చుట్టూ కొందరు వ్యక్తులు వింతగా తననే చూస్తున్నారు. అప్పుడుగాని ఆమె అంత హఠాత్తుగా ఎందుకు వెళ్ళిందో తోచలేదు.

నాటినుండి అతడ్ని ఆమె చూపులు వీడలేదు. వెంటాడుతూనే ఉన్నాయి. అనుక్షణం వీల్ని వెంటాడుతూనే ఉన్నాయి. ఆమెను కనుక్కోను అతడు చేసిన (ప్రయత్నాలన్నీ వ్యర్థమే అయ్యాయి.

ఆనాడు ఆమెనుండి పొందిన వలపు మాధుర్యాన్ని నెమరువేసుకుంటూనే వున్నాడు. ఆ మననంలో ఆ మధనంలో అతడు మరో (స్త్రీని కన్నెత్తి చూడలేదు. వెయ్యి నాపి పర్తించలేదు.

అతడికి ఆమె కావాలి.

ఆమె ఊహలు తీరని దాహంలా

సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ చివరి పేజీ చదువుతున్నారు ఈ పేజీ అయిపోగానే మాగజైన్ నుంచి పేజీలు తొలగించి మీ సెంటర్ సెన్సేషన్ కలెక్షన్ ఫైల్లో భద్రపరచండి.

తాపం పుట్టించి పిచ్చివాణ్ణి చేస్తున్నాయి.

అతని నిట్టూర్పుల వేడికి ఆ గదిలో వాతావరణం సైతం వేడెక్కిపోయింది.

మృదువుగా తలుపుతెరచుకుంది.

అ(ప్రయత్నంగా అతని చూపులు ద్వారం దగ్గర (గుచ్చుకున్నాయి.

ముందుగా పారాణీ అద్దుకున్న పాదాలు, తెల్లచీర. తర్వాత పాల్గ్లాసు పట్టుకున్న లేతహస్తం.

చివరకు తన భార్య.

ఆమెను చూస్తూనే అతడు దిగ్గున లేచాడు. ఉద్వేగంతో పులిక్కిపడ్తున్న శరీరాన్ని అదుపులో పెట్టుకోలేకపోయాడు.

ఆమె... ఆమె!

అలనాడు... ఆ వర్షం కురిసిన రోజు.

అతడు తల విదుల్చుకొని మరీ చూశాడు. అనుమానం లేదు.

ముందు సం(భమం, తర్వాత సంతోషం, ఆ తర్వాత సందేహం.

"మన్నా?" అన్నాడు.

ఆమె తలెత్తలేకపోయింది. ఆ సిగ్గే ఆ మౌనమే వాదినలకు తన పుత్సాహంలోని ఆరాటాన్ని విప్పలేకపోయింది. ఇప్పుడూ అదే చూ

నం, అదే లజ్జా భారం.

అతనిలో వెయ్యి అనుమానాలు. కోటి (ప్రశ్నలు.

ఇన్నాళ్ళూ ఈ దివ్యమంగళ రూపాన్ని సందర్శించాలని తాను పడిన ఆరాటం ఏమైంది? (ప్రతి అణువులోనూ ఆమె రూపాన్ని గాంచాలని పొందిన వ్యధ ఏమైంది?

అప్పుడతడు (ప్రేమికుడు.

ఇప్పుడితడు భర్త.

భర్తను మోసం చేయను సిద్ధపడిన భార్యను యే సగటు భారతీయ భర్త మన్నించడు!

అతడు చటుక్కున లేచాడు.

భళ్ళున గది తలుపులు తెరుచుకున్నాయి. అతడెక్కడకు వెళ్తున్నాడో ఎందుకు వెళ్తున్నాడో ఎవరికి తెలియలేదు.

ఆ భార్య కంట ఒక కన్నీటి బిందువు జారిపడి జాలిగా ఆమెను పలుకరించింది.

వచ్చేవారం

మరో సెంటర్ సెన్సేషన్ ★